ప్రజాశక్తి
మంగళవారం 2 డిసెంబర్ 2025

డిజిటల్ మార్కెట్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

ప్రజాశక్తి-చింతపల్లి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిజిటల్ మార్కెట్. సర్టిఫికెట్ కోర్స్ సోమవారం ప్రారంభించారు. రిసోర్స్ పర్సన్ ఎల్. కృష్ణకాంత్ విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాలపై శిక్షణ అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయభారతి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ప్రతి రంగంలోనూ డిజిటలైజేషన్ వేగంగా విస్తరిస్తోందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు డిజిటల్ మార్కెట్‌పై ప్రొఫెషనల్ ట్రైనింగ్ తీసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ సర్టిఫికేట్ కోర్సును పి.యం. ఉష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కోర్సుకు కన్వీనర్‌గా నాగేంద్రబాబు, కో-కన్వీనర్‌గా రమణ వ్యవహరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు. సర్టిఫికెట్ కోర్సుల నిర్వహణకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పాడేరు) ఆర్థిక సహకారం అందిస్తున్నారని తెలిపారు.

మాట్లాడుతున్న రిసోర్స్ పర్సన్

నిచ్చెన ఎక్కి బ్రిడ్జి ని దాటుతున్న సిబ్బంది

పింఛన్ పంపిణీ కోసం..

సచివాలయ సిబ్బందికి తప్పని పాట్లు

ప్రజాశక్తి-కాశీపట్నం: అల్లూరి జిల్లా అనంతగిరి మండలం పరిధిలోని పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఉద్యోగులు అష్ట-కష్టాలు పడుతున్నారు. మండలంలో రొంపల్లి పంచాయతీ వెటర్నరీ అసిస్టెంట్, చిలకలగెడ్డ సచివాలయంకు సంబంధించిన ఇంజనీర్ అసిస్టెంట్ ఆయా గ్రామాలలో పింఛన్ పంపిణీ చేసేందుకు సమీపంలోని గోస్తాని నదిపై అరకొరగా నిర్మించిన బ్రిడ్జిపై కర్రల నిచ్చెన సాయంతో అతి కష్టం మీద బ్రిడ్జి దాటుకుంటూ వెళ్లి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నదిపై ఉన్న వంతెన పూర్తి చేయక పోవడంతో అటుగా వెళ్తున్న ఉద్యోగులు, ఆయా గ్రామాల ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారని స్థానికులు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

-జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి -అనంతగిరి: రాబోయే స్థానిక ఎన్నికలలో తెదేపా గెలుపే లక్ష్యమని జిసిసి చైర్మన్, మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ ఇన్ చార్జి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కొండిబ పంచాయితీ దమ్ముకు గ్రామంలో మండల తెదేపా అత్యవసర సమావేశం ఆ పార్టీ అధ్యక్షులు సువ్వేరి. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరో రెండు మూడు నెలల్లో స్థానిక పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. మండలంలోని ఉన్న 24. పంచాయితీలలో సర్పంచులు, ఎంపిటీసీలు, జడ్పిటిసి పార్టీ గెలిపే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలపాలన్నారు. మారుమూల గ్రామాల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పున్నమ్మ, మండల భాజీ అధ్యక్ష కార్యదర్శులు బుజ్జిబాబు, ఆనంద్, పంచాయతీ అధ్యక్షులు శ్యామ్. నగేష్, చిరంజీవి పాల్గొన్నారు .

మాట్లాడుతున్న శ్రావణ్ కుమార్

ఉత్సాహంగా విభిన్న ప్రతిభావంతుల పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న ఎఎంఒ భాస్కరరావు

ప్రజాశక్తి-పాడేరుటౌన్: వైకల్యం వారి ఉత్సాహాన్ని ఏ మాత్రం కుంగదీయ లేదు. వారి ఆత్మస్థైర్యం ముందు వైకల్యం ఓడిపోయింది. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని సోమవారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో తలారిసింగి జిటిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాలలో జరిగిన క్రీడా పోటీల్లో క్రీడా స్ఫూర్తి, పోటీతత్వం వెల్లివిరిశాయి. జిల్లా స్థాయి విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలు నిర్వహించారు. సమగ్ర శిక్ష జిల్లా ఎపిసి సిఎ స్వామినాయుడు, సహిత విద్య జిల్లా కో ఆర్డినేటర్ కొమ్ము భాస్కరరావు పోటీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అంగవైకల్యం ప్రతిభకు అడ్డు కాదన్నారు. దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని విధాల తోడ్పాటు అందిస్తూ అసెస్ మెంట్ క్యాంపులు నిర్వహించి ఉపకరణాలు అందజేస్తున్నామన్నారు. అనంతరం దివ్యాంగులు పలు క్రీడల్లో ఉత్సాహంగా తమ సత్తా చాటారు. పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న పిల్లలందరికీ బహుమతులు అందజేశారు. స్థానిక పాఠశాల హెచ్ఎం టి.నాగేశ్వరరావు, డిఎస్ డిఒ, పారా స్పోర్ట్స్ అండ్ టెక్నికల్ ఆఫీసర్స్ కె.సంతోష్, పి.రాజేష్, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

మన్యంలో చిరుజల్లులు

ప్రజాశక్తి -అనంతగిరి: తుఫాన్ ప్రభావ కారణంగా మండలంలోని ఆదివారం నుండి సోమవారం సాయంత్రం వరకు చిరుజల్లులు కురుస్తూ రోజంతా పొగ మంచు కమ్మేసింది.రోజంతా తేలికపాటి వర్షం కురవడంతో చేతికి అంది వచ్చిన వరి, సోడి, సామలు, ఇతర పప్పు దినుసుల రైతులు ఆందోళన చెందుతున్నారు.

దుంబ్రిగుడ:- దిత్వా తుపాన్ కారణంగా మండలంలో సోమవారం మోస్తారు వర్షం కురిసింది.ఆదివారం రాత్రి నుంచి మబ్బులు వేసి మోస్తారు వర్షం కురిసింది. సోమవారం కూడా మబ్బులు వేసి చల్లటి గాలులతో కూడిన వర్షం కురిసింది. చల్లటి గాలులతో చలి ఎక్కువగా ఉండటంతో గిరిజనులు పలు ఇబ్బందులు పడ్డారు.

డుంబ్రిగుడలో కురిసిన చిరు జల్లులు

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండలంలోని జర్జుల పంచాయతీ పరిధి అమలగూడ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం పంచాయతీ అభివృద్ధి నిధులతో సోమవారం స్థానిక సర్పంచ్ పోర్తిమా సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు హాజరయ్యారు. సర్పంచ్ మాట్లాడుతూ సుమారుగా 80 మీటర్ల సీసీ రోడ్డుకు 4లక్షల 35 వేలతో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు.సిసి రోడ్డు నిర్మాణాల పనులు ప్రారంభించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోడా.సాధురం, బి.రామారావు, రామమూర్తి మాధవరావు, సెక్రెటరీ నీలకంఠ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

మాట్లాడుతున్న డిఇఒ

పాఠశాలలో డిఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: గసబ పంచాయతీ మొర్రిగుడ పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత ఉన్నారని గసబ మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్ స్పందనలో జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ మాట్లాడుతూ, 227మంది విధ్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ఉపాధ్యాయ కోరత ఉండటం సబబు కాదని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న మొర్రిగూడ పాఠశాలకు అదనపు భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మొర్రిగూడ పాఠశాలను హైస్కూల్‌గా ప్రమోట్ చేయాలనీ కోరారు. జంగిడివలస, గొంది గూడ, చిమిలిగూడ పాఠశాల భవనం పనులు పూర్తి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి. సుందరరావు, సీఆర్పీ బాలు, వార్డ్ మెంబర్స్ పాంగి. సత్యనారాయణ, వంతాల. ఆనందరావు, పాఠశాల చైర్మన్ పి.రంజిత్ కుమార్, ప్రధానోపాధ్యాయులు పి నీలకంఠం పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: విద్యార్థులకు అర్థమయ్యే లాగా ఉపాధ్యాయులు బోధన సాగించాలని ఎంఇఒ 2 గేన్ను చెప్పారు. బల్లుగూడ ఎంపీపీ పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన మెనూ సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు: మండలంలోని పెద్దగూడ కాంప్లెక్స్ పరిధి టొంగి కోట ఎంపీపీ స్కూల్, పెదగూడ, సారధి గ్రామాల ఎంపీపీ పాఠశాలలు, గత్తు మలడ, గలగండ, జర్రి పడ, బాకుబేడా గ్రామాల పాఠశాలల్లో సోమవారం మండల విద్యాశాఖ అధికారి కే.కృష్ణమూర్తి తనిఖీ చేశారు. ప్రతి పాఠశాలలో టిఎఆర్ఎల్ ప్రోగ్రాం కచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల ప్రగతి పెంచే విధంగా విద్యాబోధన అందించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు 100 రోజుల రెడీ నెస్ ప్రోగ్రాం తప్పనిసరి ప్రతి పాఠశాలలో జరగాలన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన

అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-రంపచోడవరం : ఏజెన్సీలోనీ వివిధ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు ఉపాధ్యాయులు విద్యను బోధించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. రంపచోడవరం గ్రామంలోని ఎస్‌టి కాలనీ ఎంపీపీ పాఠశాలను సోమవారం కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ పరిశీలించారు. ముందుగా పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ఆరా తీశారు. రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన పథకాన్ని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎం ఏవిధంగా తయారు చేసింది ఆయన ఆరా తీశారు. ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్లు ప్రకారం విద్యార్థులకు ఏఏ పాఠాలు చెప్పాలో ముందుగా సిద్ధం చేసుకుని పాఠాలు చెప్పాలని సూచించారు. టరల్ ప్రోగ్రాం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు.

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్ తదితరులుదచీశీలవం

అనంతరం ఎస్‌టి కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో బాల బాలికలకు ఆటపాటలతో ఏబిసిడిలు అక్షరాల ద్వారా చదువుపై దృష్టి పెట్టే విధంగా అంగన్వాడి టీచర్లు చదువు చెప్పాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో బాల బాలికలు ప్రతిరోజు ఎంత ఎత్తు పెరుగుతున్నది, ఎంత బరువు పెరుగుచున్నది సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. బాల బాలికలకు ప్రతిరోజు పాలు గుడ్లు, చిక్కిలు ఆహారం ఏ విధంగా అందించుతున్నదీ ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలో వివిధ రకాలైన బొమ్మలు వాటి పేర్లు అర్థం చేసుకునే విధంగా టీచర్లు బాలబాలికలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఒ కోటేశ్వరరావు, తహసిల్దార్ పి.బాలాజీ సర్పంచ్ ఎం.బొజ్జయ్య, ఎంపిడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపిడీవో వై రాజు, ఏ.జయంతి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సిడిపిఒ కే ఉమా, ప్రధానోపాధ్యాయులు పి.మంజుల, ఉపాధ్యాయురాలు డి. వనజ, పంచాయతీ కార్యదర్శి కామరాజు, ఫణి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-రంపచోడవరం : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆద్వర్యాన సోమవారం కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిర్మాణ రంగంపై ఆధారపడి కాకినాడ జిల్లాలో సుమారు రెండు లక్షల కుటుంబాలు జీవనాధారంగా కొనసాగుతున్నాయని, అయితే గత ఆరు సంవత్సరాలుగా సంక్షేమ బోర్డు పథకాలు నిలిపివేయడం వల్ల కార్మికులు తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం వసూలు చేసిన 1శాతం లేబర్ సెస్ నిధుల్లో సుమారు రూ.3,000 కోట్లు బ్యాంకుల్లో నిల్వగా ఉన్నా ప్రమాదాలు, అనారోగ్యాలు, మరణాలైన సందర్భాల్లో బాధిత కుటుంబాలకు నిధులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం, నిధుల కేటాయించాలని,

ర్యాలీ నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

సంక్షేమ బోర్డులో కార్మికుల నమోదు, రిన్యూవల్ ప్రక్రియ వేగవంతం చేయాలని, నమోదైన కార్మికులకు గుర్తింపు కార్డుల ఇవ్వాలని, ప్రతి మండలంలో కార్మికుల కోసం మెడికల్ క్యాంపుల నిర్వహించాలని, గత ఆరేళ్లలో ప్రమాదాలు/అనారోగ్యంతో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహకారం అందించాలని, భవన నిర్మాణ కార్మికులకు సొంత గృహాల మంజూరు చేయాలని, ప్రభుత్వం ఇచ్చే 3 సెంట్ల ఇళ్ల స్థలాల్లో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, సంక్షేమ బోర్డు పనితీరుకు ఆటంకం లేకుండా కార్మిక శాఖలో ఖాళీ పోస్టుల భర్తీ చేయాలని జిల్లా స్థాయి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు స్క్రూటనీ కమిటీని పునరుద్ధరించాలని కోరారు.

మాట్లాడుతున్న కొండరెడ్డి సంఘం నాయకులు

ఏలూరు జిల్లా నుండి రేషన్ ఇప్పించాలి

ప్రజాశక్తి-విఆర్.పురం : ఏలూరు జిల్లా పరిధిలోని పోలవరం నిర్వాసిత కాలనీల్లో నివాసముంటున్న నిర్వాసితులకు రేషన్ సరుకులు అల్లూరి సీతారామరాజు నుండి తప్పించి ఏలూరు జిల్లా నుండి ఇవ్వాలని ఆదివాసీ కొండరెడ్డి సంఘం ప్రతినిధి, వేట్ల ముత్యాలరెడ్డి, సర్పంచ్ అందెల సీతారామిరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని రేకపల్లి కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలం.లో తుమ్మిలేరు పంచాయతీ పరిధిలోని కొండేపూడి, కొల్లూరు, తుమ్మిలేరు, పోచవరం, చొక్కనపల్లి గ్రామాల ప్రజలకు ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం, రామన్నగూడెం గ్రామ పరిధిలో పోలవరం నిర్వసితుల పునరావాస కాలనీల్లో ఇళ్ల ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ ఐదు గ్రామాల నిర్వసితులకు కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత గ్రామానికి సుమారు 290 కిల్లోమిటర్లు వెళ్లి కిరాయి బండికి రూ.16000 చెల్లించి రేషన్ బియ్యం తీసుకొని రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాలను కలప కుండా పోలవరం జిల్లా అని పేరు పెట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు. పోలవరం నియోజకవర్గాన్ని కలిపి ఏజెన్సీ జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో. విన్నెల పోసి రెడ్డి, వాళ్ళ రాజేంద్ర రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలను సందర్శించిన బొజ్జిరెడ్డి

ప్రజాశక్తి-రంపచోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను రాఊ ఎస్‌టి కమిషన్ బొజ్జిరెడ్డి సోమవారం సందర్శించారు. విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, గెస్ట్ ఫ్యాకల్టీతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. క్యాంపస్‌లో ఉన్న ప్రధాన సమస్యలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సమగ్ర సమాచారం సేకరించిన ఆయన, సాధ్యమైనంత త్వరలో కాలేజ్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, గెస్ట్ ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జిసిసి మేనేజర్‌గా రాజబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-జికే.వీధి : మండలంలోని గిరిజన సహకార సంస్థ మేనేజర్‌గా కుడుముల రాజబాబు సోమవారం బాధ్యత స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేసిన విజయకుమార్ కొయ్యూరు సొసైటీ మేనేజర్‌గా బదిలీ అయ్యారు. గూడెం కొత్తవీధి బ్రాంచ్ అకౌంటెంట్‌గా పని చేసిన రాజబాబు మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. గూడెం కొత్తవీధి బ్రాంచ్ అకౌంటెంట్ గా కొండబాబు బాధ్యత స్వీకరించారు.

ధర్నా చేస్తున్న జిసిసి హమాలీలు

జిసిసి హమాలీలకు బకాయి వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-మారేడుమిల్లి : గిరిజన సహకార సంస్థ (జిసిసి) హమాలీలకు అక్టోబర్, నవంబర్ నెలల జీతాలు తక్షణమే చెల్లించాలని సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కలువముల రామిరెడ్డి, సుంకరి అప్పారావు మాట్లాడుతూ రెండు నెలల జీతాలు ఇప్పటికీ ఖాతాల్లో జమ కాకపోవడంతో హమాలీలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితేనే డొక్కాడే తమకు జీవితం రెండు నెలలుగా వేతనం నిలిచిపోవడంతో కుటుంబాలను తీవ్ర కష్టాల్లో నెట్టుకొస్తున్నామని వాపోయారు. పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, అద్దె, నిత్యావసరాల కొనుగోలు అన్నీ నిలిచిపోయాయని తెలిపారు. జీతాల చెల్లింపులో జీసీసీ సివిల్ సప్లై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-విఆర్.పురం : మండలంలోని సీతంపేట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఐఎఫ్ఎల్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు సోమవారం ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్ పులి సంతోష్ కుమార్, ఎంపిటీసీ పూనెం ప్రదీప్ కుమార్ చేతులమీదుగా బాధితులకు అందజేశారు. ఐఎఫ్ఎల్ సంస్థ ఎండీ బొమ్మగాని బాలకృష్ణ ఆదేశాల మేరకు ఆ సంస్థ డైరెక్టర్లు అబ్దుల్ రెహమాన్ బాబా, ఎస్‌కే.భాషా, అత్తిలి వీరబాబు, ఎస్‌డి.మేహబూబ్ స్వయంగా వెళ్లి బాధితులకు ముప్పై వేల రూపాయల విలువైన గృహోపకరణాలు, ఇతర అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మీ, సంస్థ డైరెక్టర్లు అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ నిరుపేద ప్రజల అభివృద్ధి కోసం బొమ్మగాని బాలకృష్ణ ఈ సంస్థను స్థాపించారని తెలిపారు. కార్యక్రమంలో ఐ.ఎఫ్.ఎల్ సంస్థ లీగల్ అడ్వైజర్స్ బైగానీ రంగారావు, కారం ప్రసాద్, సాయి, వర ప్రసాద్, జి.వరలక్ష్మి, పొడియం శ్రీరామమూర్తు, గుండుపుడి లక్ష్మణరావు, పంకు సత్తిబాబు, శ్రీరపు తాతబాబు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ఎంపిపి కారం లక్ష్మి తదితరులు

ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీలు



హుకుంపేటలో ర్యాలీ చేపడుతున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-యంత్రాంగం

హుకుంపేట: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఉప్ప వైద్యాధికారి రేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హెచ్ఐవి ప్రాణాంతకమైన వ్యాధి కాదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. హెచ్ఐవి నిర్ధారణకు పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి మహేష్, పబ్లిక్ హెల్త్ నర్స్ సావిత్రి పాల్గొన్నారు.

పాడేరు:- అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలోని పాడేరు ఐటిడిఎ కాఫీ హౌస్ లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా లెప్రోసి ఎయిడ్స్, టీ.బీ అధికారి ఎం. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఎయిడ్స్ దశ ఇది హెచ్.ఐ.వి ఇన్‌ఫెక్షన్ అత్యంత తీవ్రమైన దశ అన్నారు. రోగనిరోధక శక్తి తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. హెచ్ఐవి బాధిత చిన్నారులతో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి, కలిసి భోజనం లో పాల్గొన్నారు. రోగులకు దుప్పట్లు టవల్లు అందించారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు భయపడాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనల ప్రకారం మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు.

అరకులోయ : స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎన్ఎస్ఎస్, డిపార్ట్మెంట్ ఆఫ్ హెల్త్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతి రావు మాట్లాడుతూ, అపరిచిత వ్యక్తులతో సంబంధాలు పెట్టుకోవద్దని అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థినిలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రంపచోడవరం : ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా సోమవారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీలో హెచ్ఐవి ఎయిడ్స్‌ను నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని పేర్కొన్నారు. ముందుగా విద్యార్థులతో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సరిత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఎయిడ్స్ కంట్రోలర్ అధికారి ప్రసన్న కుమార్, డిఎల్‌డిఓ కే కోటేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, తహసిల్దార్ పి.బాలాజీ, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతూరు : చింతూరు హైస్కూల్ నుండి మెయిన్ సెంటర్ వరకు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ఉదయ్ కుమార్ రెడ్డి, కె గంగరాజు, మోహన్, ఆశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొయ్యూరు : మండలంలోని డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌సి డాక్టర్లు వినయ్ కుమార్, రవీంద్ర, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జికే.వీధి : మండలంలోని పిహెచ్‌సి వైద్యాధికారి ఋషశ్రీ, డాక్టర్ శివరామ్ ఆదేశాలు మేరకు, రింతాడ-1 సబ్ సెంటర్‌లో ఎయిడ్స్ డే అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌టిఎస్ అశోక్, ఎస్‌టిఎల్ఎస్ వెంకటరావు, ఐసిటి కౌన్సిలర్ కామేశ్వరరావు, ఎల్‌టి గోవింద్, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం యోగిత పాల్గొన్నారు.

అరకులోయలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ చలపతిరావు

సీలేరు : జీకే వీధి మండలం దారకొండలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య అధికారి ఎస్.కె బాబాజీ, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : మండలంలోని జడ్డంగి ప్రాథమిక (పాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వని నేతృత్వంలో వైద్యసిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఆసుపత్రి ప్రాంగణం నుంచి జడ్డంగి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రంప చోడవరంలో ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

మాట్లాడుతున్న మానవ హక్కుల నేర నిరోధక సంఘం చైర్మెన్ రాకేష్ నాయక్

హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మానవ హక్కుల నేర నిరోధక సంఘం చైర్మెన్ రాకేష్ నాయక్

ప్రజాశక్తి-కాశీపట్నం: ఆదివాసి గిరిజనులు తమకున్న హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోకపోతే అన్యాయానికి గురియే ప్రమాదం ఉందని మానవ హక్కుల నేర నిరోధక సంఘం చైర్మెన్, హైకోర్టు న్యాయవాది బోడ రాకేష్ నాయక్ అన్నారు. మండలంలోని ఎగువశోభ పంచాయితీ మర్దిగూడ గ్రామంలో షాలేమ్ ప్రార్థనా మందిరంలో ఆదివాసీ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాకేష్ నాయక్ మాట్లాడుతూ., 5వ షెడ్యూల్లో ఆదివాసీ గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులు ఉన్నాయని, న్యాయపరంగా హక్కుల సాధన ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ హక్కులు కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం మానవ హక్కుల నేర నిరోధక సంఘం మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడుగా వంతల రాజు, కార్యదర్శిగా చిట్టం రమేష్, ఉపాధ్యక్షులుగా సోమెల సోమేష్, సహాయక కార్యదర్శిగా పాంగి అప్పలస్వామి, ట్రెజరర్‌గా కొర్ర రాజు, సభ్యులుగా రమేష్, కామేష్, మోహన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నేర నిరోధక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణ కుమారి, జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు సైమన్ పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: మండల కేంద్రంలోని స్థానిక బేతేలు సంఘం ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలను కమ్యూనిటీ భవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా క్రిస్మస్ వేడుక కేక్ ను పాస్టర్ ఎస్ సుదర్శన్ కట్ చేసి సంగస్తులకు పంచి పెట్టారు. అనంతరం క్రైస్తవ బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంగస్తులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ తల్లి పండుగ

ప్రజాశక్తి- దుంబ్రిగుడ: ఆదివాసి గిరిజన సాంప్రదాయ బద్ధానికి ప్రతీకగా మండలంలోని సావ్వా పంచాయతీ కమలబంధ గ్రామంలో గంగమ్మ తల్లి గ్రామ దేవత పండగా జాతరను జరుపుకున్నారు. ఈ పండుగను ప్రతిఏటా డిసెంబరులో జరుపుకుంటారు. ఈ ఉత్సవాలను గ్రామ పొలిమేర దగ్గర ఉన్న గ్రామ దేవత గంగమ్మతల్లి గుడి నుండి దేవత జ్యోతిని గ్రామంలో తీసుకువస్తారు. ఆ తరువాత వారం రోజులపాటు చుట్టూ పక్కల పరిధిలో గిరిజన భక్తులతో పాటు స్థానిక పరిసర ప్రాంతాల వారు పాల్గొని ప్రత్యేక పూజలు అందుకుంటూ, జ్యోతిని దర్శించుకుంటారు. థింసా నృత్యంతో పాటు, గిరి యువత సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు.

సంప్రదాయ దుస్తులతో పండగలో పాల్గొన్న గిరిజనులు

'కిరండూల్'కు తాత్కాలిక కోచ్

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కిరండూల్ - విశాఖపట్నం ప్యాసింజర్ రైళ్లకు తాత్కాలికంగా అదనపు కోచ్‌లను జోడిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. 58501 విశాఖపట్నం - కిరండూల్ ప్యాసింజర్‌కు ఈ నెల 2, 4, 6, 8, 10, 12, 14, 16,18, 20, 22, 24, 26, 28 తేదీల్లో ఒక 3వ ఎసి ఎకానమీ కోచ్ అదనంగా ఉంటుందని, 58502 కిరండూల్ - విశాఖపట్నం ప్యాసింజర్‌కు తిరుగు ప్రయాణంలో ఈ నెల 3, 5, 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29, తేదీల్లో ఒక 3వ ఎసి ఎకానమీ కోచ్ అదనంగా జోడిస్తున్నట్లు పేర్కొన్నారు.

వికలాంగుల హక్కుల చట్టం తెలుగు ప్రతి ఆవిష్కరణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, సౌకర్యార్థం తెలుగులో రూపొందించిన వికలాంగుల హక్కుల చట్టం-2016, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియమావళి -2023 ప్రతులను సోమవారం జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించారు.

సంపద తయారీ కేంద్రంలో వానపాములు విడుదల

వానపాములు వేస్తున్న అధికారులు

ప్రజాశక్తి -అనంతగిరి: మండల కేంద్రంలో చెత్త సంపద తయారీ కేంద్రంలో సోమవారం వర్మీ కంపోస్ట్ తయారీకి వానపాములను విడుదల చేశారు. పంచాయతీ సచివాలయం సెక్రటరీ సిఎస్ దేవా ఆధ్వర్యంలో ఎంపీడీవో ప్రభాకర్ రావు, ఎంపీపీ శెట్టి నీలవేణి, స్థానిక సర్పంచ్ సోమెల రుతూ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్మీ కంపోస్ట్‌తో ఆరోగ్యకరమైన వ్యవసాయ పంటలు పండించవచ్చునన్నారు. పారిశుద్ధ్య కార్మికులను తమ ఇళ్లలో నిలువ ఉంచిన తడి పొడి చెత్తను అందించాలని వారు కోరారు. 2030 నాటికి ప్రభుత్వం పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సంకల్పించిందన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది సునీత, శేఖర్ బాబు పాల్గొన్నారు .

రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరిస్తున్న చింతపల్లి ఎస్‌పి నవజ్యోత్ మిశ్రా

ప్రజాశక్తి-జీకే.వీధి : డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా రింతాడ గ్రామంలో ఈనెల 6న నిర్వహించనున్న రక్తదాన శిబిరం, అవయవదానంపై అవగాహన కార్యక్రమం పోస్టర్‌ను చింతపల్లి ఏఎస్పి నవజ్యోతి మిశ్రా చేతుల మీదగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రక్త దాతలు కావాలని పిలుపునిచ్చారు.

పలుచోట్ల తేలికపాటి జల్లులు

కొయ్యూరులో కురుస్తున్న తేలికపాటి జల్లులు

ప్రజాశక్తి-కొయ్యూరు : దిత్వా తుఫాను ప్రభావంతో కొయ్యూరు మండలంలో సోమవారం పలుచోట్ల తేలికపాటి జల్లులు పడ్డాయి. ఆదివారం సాయంత్రం నుంచి వాతావరణం మారింది. కొయ్యూరు తదితర గ్రామాలలో ఆదివారం రాత్రి తేలికపాటి వర్షం కురిసింది. సోమవారం ఉదయం కూడా ముసురు వాతావరణం కొనసాగింది. కొయ్యూరు తదితర గ్రామాలలో వరిపంట పండిపోయి కోత దశలో ఉంది. కొన్నిచోట్ల రైతులు పంట కోతలు కోస్తున్నారు. వర్షం పడుతుండడంతో ఆందోళన చెందుతున్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి- సీతమ్మధార : కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఎఐసిసి పరిశీలకులు సునీల్ కొండాజీ ఆహిరే అన్నారు. సోమవారం ఉత్తర నియోజకవర్గ ఇన్‌ఛార్జి హాసిని వర్మరాజు ఆధ్వర్యంలో ఎన్‌జివోస్ కాలనీ కాలనీ వద్ద ఫంక్షన్ హాల్‌లో పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఎపిసిసి వైస్ ప్రెసిడెంట్, పిసిసి పరిశీలకులు మార్టిన్ లూథర్, అమర్ జహబెగ్ , వేగి వెంకటేష్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ కొండాజీ ఆహిరే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళనచేసి, సంస్థాగతంగా బలోపేతంపై తాము ప్రధానంగా దృష్టి పెడుతున్నట్లు వెల్లడించారు. గ్రామ స్థాయి నుండి పార్టీకి సేవ చేసిన సీనియర్ నాయకులు కార్యకర్తలను ప్రశంసించారు. జిల్లాలో పార్టీని సరైన దిశలో నడిపించే నాయకుల అవసరం ఉందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా యువతరాన్ని పోరాటమార్గంలో ముందుండి నడిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ముఖ్య నాయకులు, సమన్వయకర్తలు హాసిని వర్మ, కెవి సూర్యనారాయణ, ప్రియాంక దండి, డిసిసి ప్రధాన కార్యదర్శి ఆనంద్‌కుమార్, కార్యదర్శి గౌతం, పద్మిని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

రంపచోడవరంలో పింఛన్ల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

రంపచోడవరంలో పింఛన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-రంపచోడవరం : మండల కేంద్రం రంపచోడవరం ఎస్టీ కాలనీలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ పి.బాలాజీ, రంపచోడవరం సర్పంచ్ యం.బొజ్జయ్య, డిఎల్‌డివో కే.కోటేశ్వరరావు, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజు, ఏవో జయంతి, హెచ్ఎం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, వీఆర్వోలు ఏ.చిన్న రాజు, శివకుమార్ పాల్గొన్నారు.

మండలంలోని రంప పంచాయతీలో సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా బాబీ, కారం సింహాచలం, నాగన్న దొర, కుంజం బాపన్న దొర తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల పరిధిలోని సంతారి, పాతకోట తదితర గ్రామ పంచాయతీలలో సోమవారం పింఛన్ల పంపిణీ నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, సచివాలయ సిబ్బంది వృద్ధులు, దివ్యాంగుల ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పింఛన్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాకూరు గ్రామ సర్పంచ్ వెంకటరమణ రాజు, క్లస్టర్ ఇన్‌చార్జి కుడేలి నూకరాజు, క్లస్టర్ కోకన్వీనర్ పాడి సుమన్, ఏఎంసీ డైరెక్టర్ ఏడే చిట్టిబాబు, సంతారి బూత్ ఇన్‌చార్జి నూకరాజు, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు, పెసా అధ్యక్షులు జన్నీ వెంకటరమణ, మండల పెసా అధ్యక్షులు చప్పాలి శంకర్, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంతల కోటేశ్వరరావు, పాతకోట గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్ర నర్సింగరావు, పాతకోట బూత్ ఇన్‌చార్జి పాడి అప్పన్న, సంతారి ప్రసాద్ రాజు, వంతల వీర్రాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేటలో పంపిణీ చేస్తున్న నాయకులు

నిజనిర్ధారణ కోసం..

మారేడుమిల్లికి వస్తున్న విద్యార్థులకు సహకరించండి

మావోయిస్టు పార్టీకీ లేఖ

ప్రజాశక్తి- అల్లూరి సీతారామరాజు జిల్లా : అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన కాల్పుల ఘటనపై నిజనిర్ధారణ కోసం వస్తున్న యూనివర్సిటీ విద్యార్థుల బృందానికి సహకరించాలని అఖిల భారత యూనివర్సిటీ విద్యార్థుల నిజనిర్ధారణ బృందం సభ్యులు మావోయిస్టులకు లేఖ రాశారు. మారేడుమిల్లి అడవుల్లో ఎన్ కౌంటర్ పచ్చి అబద్ధం అంటూ అభయ్ పేరుతో పత్రికలకు విడుదల చేసిన ప్రకటనను తాము చూశామని, ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలు వెల్లడికావాల్సిన అవసరం ఎంతైన ఉందని తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామిక వాదులుగా, పౌరులుగా, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, శాంతిని కాంక్షించే వారిగా దేశంలోని వివిద విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు, పరిశోధకులుగా దేశ ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ఉందని భావించి దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులతో ఒక నిజనిర్ధారణ బృందంగా ఏర్పడ్డామని, ఈ నెల 5వ తేదీన మారేడుమిల్లి అటవీ ప్రాంతానికి వస్తున్నామని తెలిపారు. కాల్పులో మరణించిన మావోయిస్టు కుటుంబాలను కూడా కలిసి వివరాలు సేకరించాలని అనుకున్నామని, తమతోపాటు అక్కడికి మీడియా ప్రతినిధులను కూడా ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నిజనిర్ధారణ విషయాన్ని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు కూడా తెలిపామని విరించారు. ప్రజలకు వాస్తవాలను తెలిపేందుకు మారేడుమిల్లి అటవీ ప్రాంతానికి వస్తున్న సందర్భంలో తమకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వ్యర్థాల నిర్వహణకు ఎఐ ఆధారిత సర్క్యులర్ ఎకానమీ

ప్రజాశక్తి-మధురవాడ

దేశంలోని పట్టణాలలో వెలువడే వ్యర్థాలను నిర్మూలించడానికి, రక్షిత నీటిని సరఫరా చేయడానికి కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సర్క్యులర్ ఎకానమి నమూనా ఉపయోగపడగలదని నిపుణులు అభిప్రాయపడ్డారు. సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "సుస్థిర అభివృద్ధిలో సర్క్యులర్ ఎకానమి' వర్క్‌షాప్‌లో ఐఐటి ఖరగ్‌పూర్ పర్యావరణ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ బ్రిజేష్ కుమార్ దూబే మాట్లాడుతూ దేశంలోని పట్టణాల నుంచి వెలువడే వ్యర్థాలలో 60 శాతం ఆర్గానిక్ వ్యర్థాలు ఉన్నాయన్నారు.

కొత్త జిల్లా పోలవరం ఏర్పాటుపై ఎమ్మెల్యే వైఖరి స్పష్టంచేయాలి

ప్రజాశక్తి -సీలేరు : కొత్తగా పోలవరం పేరుతో ఏర్పాటు చేయనున్న కొత్త జిల్లాపై పోలవరం నియోజకవర్గం లేనందున పోలవరం ఎమ్మెల్యే బాలరాజు వైఖరేంటో తెలియజేయాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలోని మొత్తం ఏడు మండలాలలో ఐదు మండలాలు షెడ్యూల్ ప్రాంతంలో, రెండు మండలాలు మైదాన ప్రాంతంలో ఉన్నాయని, మైదానం ప్రాంత మండలాలైన కొయ్యలగూడెం, టి.నర్సాపురం మండలాలలో కొన్ని ఆదివాసీ గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేయబోయే పోలవరం జిల్లాలో కేవలం రంపచోడవరం, చింతూరు డివిజన్లను మాత్రమే నోటిఫై చేయడం జరిగిందని, పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలో ఉన్న ముంపు మండలాలు పోలవరం, వేలేరుపాడు, కుకునూరు, పునరావాస మండలాలు జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం లేకపోవడం బాధాకరమన్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే బాలరాజు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి కూడా మాట్లాడకపోవడం దారుణమన్నారు. పోలవరం నియోజకవర్గాన్ని కొత్త జిల్లాలో కలపాలా, వద్దా చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ పి.రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోడే ముక్కయ్య, రాష్ట్ర కార్యదర్శి కన్నప్పరాజు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు తెల్లం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత సోలార్ కనెక్షన్లు

- ఎపిఇపిడిసిఎల్‌తో సద్భవ్ ఫ్యూచర్ టెక్ అవగాహనా ఒప్పందం

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న రెండు సంస్థల ప్రతినిధులు

ప్రజాశక్తి- సీతమ్మధార : ఎస్‌సి, ఎస్‌టిల గృహాలపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఎపిఇపిడిసిఎల్ సంస్థ సద్భవ్ ఫ్యూచర్ టెక్ లిమిటెడ్‌తో సోమవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సిఎండి ఇమ్మడి పృథ్వీతేజ్, డైరెక్టర్ (ఆపరేషన్స్) టివి. సూర్యప్రకాశ్ సమక్షంలో సిజిఎం ఎల్. దైవప్రసాద్, సద్భవ్ ఫ్యూచర్ టెక్ లిమిటెడ్ డైరెక్టర్ భూపేంద్ర సింగ్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం కింద నర్సీపట్నం, పాలకొండ, పెద్దాపురం, రామచంద్రపురం, టెక్కలి, విజయనగరం రూరల్, తాడేపల్లిగూడెం డివిజన్లలోని 44,998 ఎస్‌సి, ఎస్‌టి సర్వీసులకు 90 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులను వచ్చే 6 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఎపిఇపిడిసిఎల్ పరిధిలోని 2 లక్షల ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారుల గృహాలపై ఉచితంగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తి అయ్యింది. ఈ పథకం కింద ప్రతి గృహ వినియోగదారుని ఇంటిమీద 200 చదరపు అడుగుల ప్రాంతంలో, 2 కిలోవాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి -తగరపువలస: స్థానిక చిట్టివలస అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఆకెళ్ళ నరసింహమూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఆకెళ్ళ భాగ్యరాజ్, గణేష్ స్వాముల ఆధ్వర్యంలో జ్యూట్ మిల్ ప్రాంతంలో అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్పస్వాములు, భవానీ దీక్షాపరులు, శివ భక్తులకు 41 రోజుల పాటు అన్నసమారాధన నిర్వహించారు.